పెద్దకథ

# అక్షింతలు

—ఎం. వి. కమలాకరరావు, శివప్రసాద్

క్రాలేజీ సెలవులు అయిపోయినయ్ శేఖర్ బట్టలు సర్దుకుంటున్నాడు

ఏమండోయ్, బావగారూ, చెప్ప కుండనే వెళతారా? సరదా ఉట్టిపడే స్వరంతో!

పెంచి పెద్దచేసిన మీ తల్లి దండ్రులకు. చెప్పకుండా వెళతానా, శారదా? అన్నాడు బాధతో

ఛ...! ఎం మాటలవి? ఏదో సరదా కన్నాగానీ నీవింత బాధపడతావను కోలే... చిన్నబుచ్చుకున్న ముఖంతో అంది శారద.

ఇందులో బాధపడటానికి ఏముంది? ఏదో...

ఏమీ లేదనమాకు...... ఎప్పుడూ నిన్నేదో పోషించినట్లు మాట్లాడావు. దేనికి? ఆమాటలు ఇంకెప్పుడూ మాట్లాడబోకు.

ఎదో పొరపాటున అన్నాగానీ నీవేం బాధపడొద్దు, అన్నాడు శేఖర్

కానీయ్ శారదా! ఇవాళ బావని పంపించేలా లేవు! అన్నారు రామనాధం గారు. చేతికర్రను టక టక లాడిస్తూ

నేనే బావకి అడ్డం పడ్డానా? చిరు కోపంతో అంది.

నీమాటలకేం గానీ, పదవోయ్ శేఖర్! అన్నారు రామనాధంగారు

★ ★ ★

రామనాధంగారు స్వతహాగా మంచి నడవడి గలవారు. శేఖర్ తనచెల్లెలి కొడుకనే భేదం లేకుండా పెంచారు శేఖర్ పుట్టిన సంవత్సరానికే తండ్రి ఇహాలోకం వదిలాడు శేఖర్ తొమ్మిదవ తరగతి చదువుతుండగా శేఖర్ తల్లి రామలక్ష్మి గుండెజబ్బుపాలయింది ఈ జబ్బులో తనెంతోకాలం బ్రతకదని తెల్సుకున్న ఆవిడ అన్నగారు రామనాధం చేతిలో తనకొడుకునుబెట్టి కన్ను మూసింది ఆస్తిపాస్తులన్నీ అప్పుల వాళ్ళపాలయి చేతిలో డబ్బుకి అవస్థ పడుతున్న రోజులలో తల్లి మరణం శేఖర్ కి మరింత విజ్ఞానం తో ముందు చూపు కల్పించాయి.

రామనాధంగారు లాయరు;ముందు వెనకా ఆస్థి ఉంది శారదే ఆ ఇంటి దీపమూ... వెలుగూ? శారద తల్లి శాంతమ్మ కూడా మంచిమనిషే శేఖర్ వచ్చాక రామనాధంగారు చేపట్టిన కేసులన్నీ దిగ్విజయం కావడం కూడాఆతని సుకృతమేమో

శారద పి యు సి చదువుకుంది. గర్వమనే అహంభావంలేక పోవడంతో సుగుణవంతురాలుగా నిలిచిపోయింది. శేఖర్ పై చదువులు చదవాలని ఉత్సాహంతో పట్నంలో రూముతీసుకొని ఉంటున్నాడు. శలవులలో రామనాధం గారింటికి వచ్చిన శేఖర్ ప్రయాణ మయ్యాడు

★ ★ ★

సెలవల్లో ఏం చేశావురా? ప్రశ్నించాడు శేఖర్ రూమ్మేట్ రామం

ఏం చేస్తా రా? నీ చచ్చుప్రశ్న నువ్వూ మూడుపూట్లా భోంచేస్తూనే గడిపా అన్నాడు శేఖర్ నవ్వుతూ

రామం, శేఖర్ ఉండేది - ఒకేరూము లోనే! మాటల్లోనే చేరుకున్నారు. వాళ్ళ రూముకు

తలుపులు తెరచుకొని లోపలికి ప్రవేశించి పుస్తకాలు దుమ్ముదులపసాగారు రామం శేఖరులు

మిమ్మల్ని అయ్యగారు పిలుస్తున్నారండి అన్నాడు అప్పుడే వచ్చిన నాయర్

వస్తున్నామని చెప్పు అన్నాడు రామం నాయరుతో

ఎమోయ్ శేఖర్ శెలవలన్నీ కులాసాగా గడిపావా? అన్నారు సుబ్బరామయ్యగారు

ఆc! ఏదో మీదయవల్ల నీళ్ళునమిలాడు శేఖర్

మావాడికేంలెండి! మహారాజులా అనబోయాడు రామం సరదాగా.

నువ్వాగరా అన్నాడు! శేఖర్ సిగ్గుగా ముద్దుగా

అన్నట్లు నీకు ఫస్టుక్లాస్ వచ్చిందట కదవోయ్! అన్నారాయన మాట మారుస్తూ.

అబ్బే ఏదో అన్నాడు కంగారుగా

అమ్మాయి నీరజా! రామానికి, శేఖరానికి కొద్దిగా ఏమన్నా అనబోయే లోపలే కాఫీ కప్పులతో ప్రత్యక్ష మయింది నీరజ

అట్టే ఇప్పుడవన్నీ ఎందుకండీ! నా కసలే

నీకు నచ్చవని తెలుసులే కానీ, ఇవాళ మా నీరజ పుట్టినరోజు అన్నాడు సుబ్బరామయ్యగారు. నీరజ వైపు చూస్తూ

ఆ మాటతో వారికి కాఫీ తీసుకోక తప్పలేదు

శేఖరుగారూ! మీకు ఫస్టువచ్చిందని నాకయినా చెప్పలేదేమండీ. అంది నీరజ నవ్వుతూ, నాకయినా అనే మాటను వొత్తి పలుకుతూ

ఆఁ అక్లాస్ .నేనువూళ్ళో ఉండగానే వచ్చింది కదండీ! అందుకనీ, ఊరు అనేసాకు గట్టిగా ఉండబట్టి ఏ బెరుకూ లేకుండా చెప్పేశాడు, శేఖరు

పోని మీ ఊళ్ళో ఉండగానే ఉత్తరంముక్క రాయొచ్చుగా అంది నీరజ

శేఖరు గొంతులో వచ్చి వెలక్కాయ పడ్డట్లయింది. మాటలు పెగలక ఆలోచిస్తున్నాడు శేఖరు. రామయ్యగారూ రామం నిరజ చెప్పిందే నిజమన్నట్లుగా చూశారు శేఖరుని: దాంతో శేఖరు తికమకపడిపోయాడు

అయిందేదో అయింది గానీండి,మీరు సాయంత్రం తప్పకుండా సినిమాకి రావాలి పట్టుదల ఉట్టిపడే స్వరంతో పలికింది నీరజ

నేనే? నేనా! అట్టే సాయంత్రం వీనూ మీరామం కల్సి ఆదేదో భరతనాట్యానికెళ్ళాలి! అన్నాడు రామం వైపు దీనంగా తనని రక్షించమనే చూపులతో

అయితే వెరీగుడ్! మీకు నచ్చదేమోనని సందేహించాగానీ, అటికెట్లు మా నాన్నగారు రిజర్వు చేసే ఉంచారు అంది నీరజ నవ్వుతూ

శేఖరుకు నీరజ ఉచ్చులో బిగిసిపోక తప్పలేదు.

అమ్మాయంత బలవంతం చేస్తోంది వెళ్ళటానికి మొహమాట పడతావేంటోయ్! అన్నారు. సుబ్బరామయ్యగారు.

మా వాడికేం భయంలెండి? రామం శేఖరుని సమర్థించాడు.

సాయంత్రం ఆరుగంటలకల్లా రావాలి... అంది నీరజ

ఇక బెట్టు చేసే బాగుండదని శేఖరాన్ని రామం ఒప్పించాడు

వెళ్ళొస్తామండీ! అంది నీరజ, రామయ్యగార్ల నుండి సెలవుతీసుకొని బయట పట్టాడు.

★ ★ ★

అస్తమయ భానుని అరుణకిరణాలు ప్రకృతి ముగ్ధమైన రూపంతోతీర్చి దిద్దుతున్నాయి శేఖరు; రామం మెరిసిపోతున్న శరీర కాంతితోనీరజావాళ్ళింటి వైపు నడిచారు.

రామం శేఖరులతనువులు వేరయినా మనస్సులు ఒక్కటే! గుమ్మంలో ఎదురయిన నీలిరజ నీరంగు పట్టుచీరలో అపరంజిబొమ్మలా మెరసిపోతున్నది, శేఖరు ముగ్ధుడయిపోయాడు. నీరజ శేఖరుల చూపులు కలిసిపోయాయి.

రామం ప్రేమని ప్రేమగా గాక వేరొకరూపంలో చూసి సంతృప్తి పడటంగావి. ప్రేమలో ఉన్నవారిని గమనించటం మాత్రమే తెల్సు. శేఖరువద్ద రామంపొందిన సహాయం అంతా ఇంతా కాదు. ఏమిటోయ్? అట్లా నిలబడిపోయారు. అమ్మా నీరజా! వాళ్ళను లోపలికి రమ్మనమ్మా... అని రామయ్యగారి పిలుపులకి ఈ లోక లోకి వచ్చారు శేఖరు నీరజలు

శేఖరు సిగ్గుపడిపోయాడు. నీరజ ఏమనుకున్నదో ఏమో? రామం అన్నా తననీలోకంలోకితెచ్చి ఉంటే బావుండేది రామయ్యగారు ఏమనుకున్నారో పరిపరి విధాల మనస్సు పరిగెత్తుతోంది. నీరజ ఒక వేళ తనని ప్రేమించటం లేదు కదా?

అనుమానాల స్పదనలతోనే నీరజ తెచ్చిపెట్టిన కాఫీగ్లాసుని ఖాళీచేశాడు. రామంగూడా కాఫీ త్రాగేసి కప్పు టేబుల్ మీదుంచాడు.

వదండిపోదాం అన్న నీరజ పిలుపు శేఖరుని ఆశ్చర్య పరిచింది ఇంతజరిగినా నీరజ నవ్వుతూ పలకరించడం ఆశ్చర్యమే మరి.

మీ నాన్నగారు రారా? ఏదోపలకరించాలని అన్నాడు:

ఆయనకి ఒంట్లోబాగులేదుట, నాయకుతో చెస్ ఆడుకుంటూ ఇంట్లో నేడంటాగుట అంది నీరజ

ఔను బాబూ! అన్నారు సుబ్బరామయ్యగారు ముక్తసరిగా డ్రయివరు రాలేదని తెల్సి రామం తనేడ్రైవ్ చేస్తున్నాడు.

శేఖరు నీరజలందు కంగీకరించారు. శేఖరు రామంప్రక్కనే ఫ్రట్ సీట్లో కూర్చోవాలనుకున్నాడు కాని నీరజ వెనకడోరుతీసి పట్టుకొని ఉండటంతో నీరజ ప్రక్కనే కూర్చోవడం తప్పలేదు. బిత్తరపోయి రామం వంక చూశాడు. రామం నవ్వుతూ స్టార్ట్ చేశాడు కారు బెరుకుగా నీరజప్రక్కనే కూర్చున్నాడు నీరజతననే గమనిస్తోందని తెల్సి శేఖరు సిగ్గుతో తబ్బిబయ్యాడు.

[ సశేషం ]